క్లుప్తంగా

కౌలురైతు కార్డులు పొందాలి

నకరికల్లు: పంటసాగు హక్కుపత్రం పొందిన ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ కౌలురైతులకు కౌలురైతు భరోసా పథకం వర్తిస్తుందని మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు గురువారం తెలిపారు. భూమి కౌలుకు తీసుకొని సాగుచేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రైతులందరూ తప్పనిసరిగా సీసీఆర్‌సీ కార్డు పొందాలన్నారు. సీసీఆర్‌సీ కార్డులను రైతుభరోసా కేంద్రంలో అందజేస్తే పోర్టల్‌లో పొందుపరుస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు రూపెనగుంట్లలో 'జగనన్న సురక్ష'

నకరికల్లు: మండలంలోని రూపెనగుంట్ల గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష గ్రామ సభ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. మండలంలోని అన్నిశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలను స్వీకరించాలన్నారు. అర్హత కలిగిన ప్రజలు ప్రభుత్వపథకాలు పొందేందుకు అర్జీలు అందజేసి పరిష్కారం పొందవచ్చని సూచించారు.

ఇంటింటికి కుళాయి పనులు ప్రారంభం

రాజుపాలెం: మండలంలోని పెదనెమలిపురి పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌లో ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసేందుకు నీళ్ల ట్యాంకు వద్ద గురువారం బోరింగ్ వేశారు. గతంలోనే నీళ్ల ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. నీళ్ల ట్యాంక్‌కు ఇరువైపుల రెండు బోరింగ్‌లు వేసి ఆ బోరింగ్‌ల ద్వారా నీళ్ల ట్యాంక్‌కు నీళ్లు ఎక్కించి ట్యాప్‌ల ద్వారా గ్రామంలో ఇంటింటికి నీళ్లు వదిలే ఏర్పాట్లు చేస్తున్నారు. జల జీవన్ మిషన పథకం ద్వారా శ్రీనివాసనగర్‌లోని 400 గృహాలకు ట్యాప్‌లు ఏర్పాటు చేసేందుకు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, జీడీసీఎంఎస్ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ, ఎంపీటీసీ నాగేశ్వరరావులు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ అంకమ్మరాజు, వేదాద్రి తదితరులు పాల్గొన్నారు.

వెలుగూరి సేవలు ఆదర్శనీయం

సత్తెనపల్లి: పేద వర్గాల ఆర్థిక చేయూత కోసం వెలుగూరి చేస్తున్న సేవలు ఆదర్శనీయమని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు అన్నారు. పట్టణ ఆర్యవైశ్యసంఘ నాయకుడు వెలుగూరి శరత్ ఆధ్వర్యంలో కలాం చేయూతలో భాగంగా భారత మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఒంటరి మహిళ టి.అనురాధకు వెట్ గ్రైండర్ (పిండిమర) గురువారం అందించారు. వెట్‌గ్రైండర్ దాతలు పి.వెంకట రామరాజు, ఎండీ దివ్య ఎలక్ట్రికల్స్ హైదరాబాద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, వైఎస్సార్ సీపీ సత్తెనపల్లి మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, కో–ఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, ధూళిపాళ్ల సొసైటీ చైర్మన్ నలబోతు శివన్నారాయణ, గుంటూరు జానీ తదితరులు ఉన్నారు.

ముప్పాళ్లలో 'కంటివెలుగు'



ముప్పాళ్ళ: మండల కేంద్రమైన ముప్పాళ్ల గ్రామసచివాలయం పరిధిలో 3వ దశ డాక్టర్ వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణుడు మధుబాబు పాల్గొని ముప్పాళ్ళ, తురకపాలెం గ్రామాలకు చెందిన 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. శుక్లాలు ఉన్న వారికి అవసరమైన శస్త్రచికిత్సలు నిర్వహించటం జరుగుతుందని వైద్యులు మధుబాబు తెలిపారు. అవసరమైన వారికి కళ్ళజోళ్ళు కూడా ఉచితంగా అందిస్తామన్నారు. సర్పంచ్ ఎం.సతీష్, కో–ఆప్షన్ సభ్యుడు అజ్గర్‌వలీ, పంచాయతీ కార్యదర్శి ఆర్.నాగేశ్వరరావు, ఏఎన్ఎం జ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్యకాంబకు సారె సమర్పణ



పెదకూరపాడు: పెదకూరపాడు శ్రీశక్తి పీఠంలోని మహాలక్ష్మి మహాసరస్వతి సమేత కన్యకాంబకు ఆషాఢమాసం సందర్భంగా పెదకూరపాడులోని వాసవి సంఘ మహిళలు సారె సమర్పించారు. ఈసందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమతావాది బాబూ జగ్జీవన్ రామ్

- సామాజిక సమానత్వం కోసం అలుపెరగని కృషి చేసిన బాబూజీ
- వాడవాడలా మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ వర్ధంతి



పట్టణంలోని అమరావతి బస్టాప్ సెంటర్‌లో బాబూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సత్తెనపల్లి: అట్టడుగు వర్గాలలో జన్మించి, భారతదేశ ఉపప్రధానిగా ఎదిగిన బాబు జగ్జీవన్ రామ్ సేవలు స్ఫూర్తివంతమని, ఆయన దార్శనికుడని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలక జయపాల్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి కార్యక్రమం గురువారం జరిగింది. ముందుగా బాబూజీ చిత్రపటానికి, అమరావతి బస్ స్టాప్ పాయింట్‌లో బాబూజీ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళుల ర్పించారు. చిలక జయపాల్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్వాతంత్య్ర సమరయోధుడిగా, అనేక మంత్రిత్వ శాఖలను సమర్థవంతంగా నిర్వహించిన నేతగా, సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొంటూనే సామాజిక సమానత్వం కోసం విశేషంగా కృషి చేసిన మహనీయుడన్నారు. సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా పనిచేసి అనేక మంత్రిత్వ శాఖలను సమర్ధంగా నిర్వహించారన్నారు. హరిత విప్లవ పితామహుడని, రాజ్యాంగబద్ధంగా ఆయన నిర్వహించిన అన్ని మంత్రిత్వ శాఖలోనూ రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత బాబూజీదేనని కొనియాడారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ పెండెం బాబురావు, సత్తెనపల్లి మండల పార్టీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, ధూళిపాళ్ల సొసైటీ చైర్మన్ నల్లబోతు శివన్నారాయణ , రేపూడి రవితేజ, జూపల్లి పాల్, చిలక రమణయ్య, సెగ్గెం వెంకటేశ్వర్లు, గని, వెలుగూరి శరత్, గుంటూరు జానీ, తదితరులు ఉన్నారు.

వడ్డెర సంఘం ఆధ్వర్యంలో....

స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా వడ్డెర సంఘ నాయకులు బాబూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు బత్తుల వెంకటస్వామి, ఒంటి పులి నాగేశ్వరరావు, గుంజి విజయ్ కుమార్, పల్లపు ధర్మారావు, వల్లెపు బ్రహ్మయ్య, కొమెర వీరాంజనేయులు, తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమరావతి బస్టాండ్ దగ్గర ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి జ్ఞాన్‌రాజ్ పాల్, నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని అమరావతి బస్‌స్టాప్ సెంటర్‌లో గల బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకున్నారు. బీసీ సంఘ నాయకులు గుంటూరు గోవిందు, కుమ్మరి దస్తగిరి, గంపా నరసింహ రావు, మంగళపూరి నాగేశ్వరరావు, పులహరి బానోజి తదితరులు పాల్గొన్నారు. మహాజన దళిత సమితి ఆధ్వర్యంలో గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎండీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు దీపాల పరంధామయ్య మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు ఏలియా, నాయకులు ఉన్నారు.



అచ్చంపేటలో జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...

గోళ్ళపాడు(ముప్పాళ్ళ): మండలంలోని గోళ్ళపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమం గురువారం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పరిమివేణు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు గద్దల క్రిస్టఫర్, దావులూరి ఎలీషా, పరిమి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో...

అచ్చంపేట: స్వాతంత్య్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ ఆదర్శ ప్రాయుడని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య అన్నారు. జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ సీహెచ్ఎస్సార్కే సాయిరెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సాతర్ల శ్రీనివాసరావు, సర్పంచ్ కంబాల వీరబాబు, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి రంగయ్యా, మాజీ అధ్యక్షుడు చిన్నయల్లమందయ్య, నాయకులు సందెపోగు పున్నారావు, ఎంపీటీసీ తెల్లమేకల నాగరాజు, ఉప సర్పంచ్ జాని, సంసోను, మొగిలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

- చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు
- పట్టణంలోని 4, 28 వార్డులలో జగనన్న సురక్ష కార్యక్రమం



మహిళకు సర్టిఫికెట్ అందిస్తున్న చల్లంచర్ల, పక్కన కమిషనర్ షమ్మి



కంటెపూడిలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ సత్య నారాయణ, పక్కన సర్పంచ్‌లు



గణపవరంలో ధ్రువపత్రం అందిస్తున్న ఎంపీపీ

సత్తెనపల్లి: సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 4, 28 వార్డుల్లో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చల్లంచర్ల మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన ఉంటుందన్నారు. అధికారుల వద్దకు ప్రజలు వెళ్లాల్సిన అవసరం లేకుండా వలంటీర్లే ప్రజల వద్దకు వెళ్లి వారికి అవసరమైన సర్టిఫికెట్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు ఉచితంగా 11 రకాల సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 4, 28 వార్డులకు సంబంధించి 4వ సచివాలయం పరిధిలో 1,276 గృహాలకు గాను 1,086 గృహాలకు సర్వే నిర్వహించగా 104 దరఖాస్తులకు గాను 94 అర్జీలకు పరిష్కారాలు, ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ షేక్ తాహేర్ ఉన్నీసా, 4వ వార్డ్ ఇన్‌చార్జ్ బచ్చు మనోహర్, మున్సిపల్ మేనేజర్ సాంబశివరావు, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ గని, బండి మల్లిఖార్జునరెడ్డి, సిరిగిరి వెంకట్రావు, సెగ్గెం నాగేశ్వరరావు, షేక్ గస్సైదా, కురిచేటి నాసరయ్య ఉన్నారు.

కంటెపూడిలో...

సత్తెనపల్లి: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సత్తెనపల్లి ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం కంటెపూడి గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సత్యనారాయణ మాట్లాడుతూ చిన్న, చిన్న సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందకపోయినా, ఏళ్ల తరబడి అవసరమైన సర్టిఫికెట్లు అందనివారు జగనన్న సురక్ష కార్యక్రమంలో పొందవచ్చునన్నారు. కంటెపూడిలో 237 దరఖాస్తుల గాను 204 పరిష్కారాలు చూపి ధ్రువీకరణ పత్రాలు అందించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం గోరుముద్దను పరిశీలించారు. కార్యక్రమంలో కంటెపూడి, కట్టావారిపాలెం గ్రామ సర్పంచ్‌లు బొబ్బిలి యమునా, మదమంచి పార్వతీకుమారి, ఎంపీటీసీ దేవినేని అనురాధ, మండల విద్యాశాఖ అధికారి ఎ.శ్రీనివాసరావు, డీటీ రాజేంద్రప్రసాద్, ఇన్‌చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎస్.శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

కొమెరపూడిలో...

జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికి భరోసా వస్తుందని సత్తెనపల్లి జడ్పీటీసీ సభ్యురాలు సంకటి నాగేశ్వరమ్మ అన్నారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడి గ్రామంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నాగేశ్వరమ్మ మాట్లాడుతూ దేశ చరిత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంటి నాయకులు లేరన్నారు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్య లక్ష్యసాధన, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధన లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. పార్టీ మండల నాయకుడు షేక్ ఎలవర్తిపాటి ఈసా మాట్లాడారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. తహసీల్దార్ ఎస్.సురేష్, గ్రామ సర్పంచ్ కొరివి అనిల్ కుమార్, ఈఓపీఆర్డీ దయాసాగర్ పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో..

రాజుపాలెం: ప్రభుత్వ యంత్రాంగం నేరుగా ప్రజల ఇళ్లకు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డిలు అన్నారు. మండలంలోని గణపవరం, అంచులవారిపాలెం గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంకా ఏమైన సమస్యలు ఉంటే సభ దృష్టికి తేవాలని, వాటిని వెంకటనే పరిష్కరిస్తామని తెలిపారు. రెండు గ్రామాలలో 250 దరఖాస్తులకు పరిష్కారం కాగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో తహసీల్దారు నళిని, సర్పంచ్‌లు బొలమాల మల్లి, అంచుల రామాంజనేయులు, వైస్ ఎంపీపీ హరి సూరమ్మనాగేశ్వరరావు, పీఎస్ మహంకాళమ్మ, మార్కెట్ యార్డు డైరెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో...

అమరావతి: మండల పరిధిలోని లేమల్లె, లింగాపురం, కర్లపూడి గ్రామాలలో గురువారం మండల స్థాయి అధికారులు జగనన్న సురక్ష పథకంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాధురి జగనన్న సురక్ష పథకం విధివిధానాలను వివరించారు. ఈకార్య క్రమంలో ఆయాగ్రామాల ప్రజలు, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోళ్లపాడు, లంకెలకూరపాడు గ్రామాల్లో...

గోళ్ళపాడు(ముప్పాళ్ళ): మండలంలోని గోళ్ళపాడు, లంకెలకూరపాడు గ్రామాల్లో జగనన్నసురక్ష క్యాంపులు గురువారం నిర్వహించారు. లంకెలకూరపాడులో మొత్తం 192 మందికి ధ్రువీకరణ పత్రాలు అందించినట్లు ఎంపీడీఓ పి.పుట్టారెడ్డి, డీటీ సీహెచ్ లక్ష్మీప్రసాద్ చెప్పారు. గోళ్ళపాడు గ్రామ సచివాలయం పరిధిలోని గోళ్లపాడు, కుందురువారిపాలెం గ్రామాల్లో 612 మందికి అవసరమైన ధ్రువీకరణపత్రాలు అందించినట్లు తహసీల్దార్ ఎం.భవానీశంకర్ తెలిపారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు కందివిత్తనాలు అందించారు. సర్పంచ్‌లు చయికం వెంకటప్పారెడ్డి, గోపు అప్పమ్మ, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

చంద్రాజుపాలెంలో...

బెల్లంకొండ: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష పథకాన్ని చేపట్టిందని ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతీ ఇంటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని గుర్తించాలన్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారిని గుర్తించి, వారికి తక్షణమే అర్హత సాధించేలా చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతీ ఇంటికీ తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. జడ్పీటీసీ గాదె వెంకటరెడ్డి, ఎంపీడీవో వెంకటరెడ్డి, తహసీల్దార్ దుర్గేష్, ఏఓ కృష్ణయ్య, ఎంఈఓ బాల సుందర రావు, సర్పంచ్ కొడవటి కరీముల్లా బాబూజీ, ఎంపీటీసీ మాదాసు రాంబాబు, ఏఎంసీ డైరెక్టర్ తమ్మిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బలుసుపాడు, పాటిబండ్ల గ్రామాల్లో...

పెదకూరపాడు: జగనన్న సురక్ష పేద ప్రజలకు రక్ష అని, పేద ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు ఇది ఒక వేదిక అని సత్తెనపల్లి ఆర్డీఓ రాజకుమారి అన్నారు. గురువారం మండలంలోని బలుసుపాడు, పాటిబండ్ల గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. బలుసుపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో రాజకుమారి పాల్గొని లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించారు. గ్రామంలో 75 దరఖాస్తులకు గాను 40 మందికి ధ్రువీకరణ పత్రాలు, పాటిబండ్లలో 100 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, గ్రామ సర్పంచ్ జోసఫ్, తహసీల్దార్ క్షమారాణి, ఎంపీడీవో నరసింహారావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా రెండు బస్సులు ఢీ

ప్రయాణికులు క్షేమం



విజయపురిసౌత్: ఎదురెదురుగా రెండు బస్సులు ఢీ కొన్న సంఘటన నాగార్జునసాగర్–మాచర్ల రహదారిలో గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి కనిగిరి వెళ్తున్న ఆర్టీసీ బస్సు నాగార్జునసాగర్– మాచర్ల రహదారిలోని ఎస్ టర్నింగ్ వద్దకు చేరుకోగానే అదే సమయంలో ప్రొద్దుటూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్‌ను ఎదురెదురుగా ఢీ కొంది. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదు. రెండు బస్సుల డ్రైవర్ల ఫిర్యాదు మేరకు విజయపురిసౌత్ ఎస్ఐ పి.అనిల్ కుమార్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రేబిస్ నివారణ టీకా శిబిరం



శిబిరంలో పెంపుడు కుక్కకు టీకా వేస్తున్న పశువైద్యాధికారి చరణ్

అమరావతి: ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా గురువారం మండల పరిధిలోని వైకుంఠపురం వెటర్నరీ డిస్పెన్సరీలో ఉచిత రేబిస్ టీకా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువైద్యాధికారి చరణ్ రేబిస్ వ్యాధి గురించి రైతులు, పెంపుడు జంతువుల యజమానులకు అవగాహన కల్పించారు. మనుషులకు జంతు సంక్రమిత వ్యాధులు రాకుండా కుక్కలకు టీకాలు వేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సత్తెనపల్లిలో...

సత్తెనపల్లి: జంతు ప్రేమికులు జాగ్రత్తలు పాటించాలని సత్తెనపల్లి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మంగు శ్రీనివాసరావు అన్నారు. గురువారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవంను పురస్కరించుకొని పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో పెంపుడు శునకాలకు రేబీస్ టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనసన్మానం



నకరికల్లు: మండలంలోని చాగల్లు గ్రామంలోని ప్రాథమికోన్నతపాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తున్న సందర్భంగా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు గురువారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు నంబూరు సుందర్‌రావు, బత్తుల సుబ్బారావు, ప్రసాద్, అప్పలరాయుడు, బేగ్, రామకృష్ణ, శ్యామ్‌లను దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. హెచ్ఎం దేవ కృపామణి, అలపర్తి భాస్కరరావు, కాంద్రు బిక్షమయ్య, సర్పంచ్ కృష్ణకుమారి, శివయ్య, వెంకటస్వామి, శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యసేవలు

దాచేపల్లి: ఇంటి వద్దకే వైద్యం అందించే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని డాక్టర్ సుచరిత అన్నారు. మండలంలోని భట్రుపాలెంలో ఇంటింటా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా గురువారం వైద్య పరీక్షలు చేశారు. సాధారణ రోగాలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. అదేవిధంగా స్త్రీలకు సంబంధించిన సమస్యలపై బాధపడుతున్న మహిళలు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇంటి వద్దకే వచ్చి వైద్యం అందించటం సంతోషంగా ఉందని, ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సుచరిత చెప్పారు. వైద్యం చేయటంతో పాటుగా రోగాలకు సంబంధించిన మందులను ఉచితంగా అందిస్తున్నామని డాక్టర్ సుచరిత తెలిపారు.

మృతుడి కుమార్తెకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న నియోజకవర్గ బీసీ సంఘాల నాయకులు

సత్తెనపల్లి: మండలంలోని కంకణాలపల్లి గ్రామ బీసీ కాలనీకి చెందిన చట్టు జనార్దన్ గత నెల 23న మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పేద కుటుంబ కావడంతో చిన్న కుమార్తె చట్టు బ్రహ్మేశ్వరి మొదటి సంవత్సరం ఇంటర్మీడియెట్ విద్యకు ఆటంకం కలగకుండా నియోజకవర్గ బీసీ సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ఫీజు మొత్తం రూ.15 వేలు వారి కుటుంబ సభ్యులకు గురువారం అందించారు. కంటేపూడి సర్పంచ్ ఇపురాపట్నం యమునా బొబ్బిలి, గంప నరసింహారావు, కుమ్మరి దస్తగిరి, కంటూ వెంకట రామయ్య, ప్రత్తిపాటి హరేకృష్ణ, విప్పర్ల ఏడుకొండలు, పిక్కిలి శివ, షేక్ చిన్న షరీఫ్, బి.కమలాకర్, కోమేర వీరంజి తదితరులు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

దాచేపల్లి: ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని రైతు సాధికార సంస్థ రీజనల్ కో–ఆర్డినేటర్ ఎస్.వెంకట్రావు అన్నారు. మండలంలోని గామాలపాడు గ్రామంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై గురువారం అవగాహన కల్పించారు. ప్రస్తుత వ్యవసాయ విధానంలో విచక్షణ రహితంగా ఎరువులు, పురుగు మందులు వినియోగించటం వలన భూమిలో ఉన్న సూక్ష్మ జీవులు చనిపోయి భూసారం క్షీణిస్తుందని, నేల చౌడుబారిపోవటం వలన పంటపై ఎంత పెట్టుబడి పెట్టిన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారని ఆయన చెప్పారు. పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపించాలని, ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన సలహాలు తాము ఇస్తామని వెంకట్రావు తెలిపారు. గ్రామాల్లోని మహిళలు ఇంటి పరిసరాల్లో కిచెన్ గార్డెన్స్ వేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమలకుమారి మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుకు ముందు పీఎండీఎస్ నవధాన్యాలు 30 రకాల విత్తనాలు కలిపి వేయాలని, పీఎండీఎస్, ఘన జీవామృతం వేయటం వలన గట్టిగా ఉన్న భూమి మెత్తగా సారవంతంగా మారుతుందన్నారు. సర్పంచ్ జంగా సురేష్, ఏఓ డి.పాపకుమారి, అధికారులు ప్రేమరాజు, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



ఆత్మహత్యకు పాల్పడిన మణికంఠ

రామవరప్పాడు: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రామవరప్పాడులోని వశిష్ట మహర్షి రోడ్డులో గురువారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన నామాల మణికంఠ(28) హరిత భార్యభర్తలు. వీరికి రెండేళ్ల పాప ఉంది. ఆరునెలలు క్రితం గ్రామంలోని రాజుల బజార్‌లో అద్దెకు వచ్చారు. మణికంఠ హెచ్‌యూఎల్‌లో సేల్స్ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తన భార్య హరిత పటమటలోని ఓ షోరూమ్‌లో విధులు నిర్వహిస్తోంది. ఈ మధ్య భార్యభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం ఇద్దరు వాదులాడుకున్నారు. దీంతో భార్య హరిత ఆ వీధిలోనే నివాసం ఉంటున్న తన తండ్రి ఇంటికి వెళ్లింది. అప్పటి నుంచి మణికంఠ ఇంట్లో నుంచి బయటకు రావడం లేదు. మణికంఠ కనిపించకపోవడంతో ఊరు వెళ్లి ఉంటాడని వారు భావించారు. గురువారం ఇంట్లో నుంచి దుర్వాసన రావడం గమనించిన స్థానికులు కిటికీలోంచి చూడగా వంట గదిలో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. భార్యభర్తల గొడవలు కారణంగా మనస్థాపానికి గురై గత మూడు రోజుల క్రితమే ఉరి వేసుకుని దుర్మరణం చెంది ఉంటాడని అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న పటమట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షిరిడీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు

కారెంపూడి: స్థానిక అంకాలమ్మ గుడి సెంటర్‌లో ఉన్న సాయిబాబా మందిరంలో గత 49 రోజులుగా జరుగుతున్న సప్త సప్తాహ పారాయణం ప్రత్యేక పూజా కార్యక్రమాలు గురువారం ముగిశాయి. ముగింపు ఉత్సవంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని బాబాకు వివిధ అభిషేకాలు, మల్లె పూల అర్చనలు, విష్ణు, సాయి చాలీసాలను పారాయణం చేశారు. పలువురు దాతల సహకారంతో ఆలయ కమిటీ పెద్దలు కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చకుడు దిలీప్ కుమార్ భక్తుల పేరుతో అర్చనలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ పెద్దలు, దాతలు నిర్వహించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

రాజుపాలెం: వైద్యశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని, వైద్యశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డిలు అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. డాక్టర్ కేవీ కృష్ణకుమార్, అనుపాలెం సర్పంచ్ సానికొమ్ము వెంకట సుబ్బమ్మ శ్రీనివాస రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సవరణ

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నరసరావుపేట బ్రాంచ్ వారు 24.06.2023 ప్రచురితమైన కడియాల విజయరాణికుమార్ గారి ప్రకటనలో డాక్యుమెంట్ నెం.3589/2001 దక్షిణం: చలిచీమల సుబ్బారావు గారి ఖాళీ జాయింటు గోడహద్దు ఉ. 58.9లు అని చదువుకోగలరు.
అలకా విజయ్‌కుమార్, అలకా వంశీకృష్ణ, న్యాయవాదులు
గుంటూరు.సెల్: 9000595227, 9848052914